జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 12 | జులై | 2025 ◆ పేజీలు : 4

## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి

- అదనపు కలెక్టర్ విద్యా చందన



**కొత్తగూడెం కలెక్టరేట్ జులై 11, ప్రజాజ్యోతి:** వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్నారు. లక్ష్మీ దేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ

మిగతా 2 లో...

# మెగా ఆధార్ క్యాంపు ద్వారా 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 11, ప్రజా జ్యోతి:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారని అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదు లు – 489, వయోవృద్ధుల సేవలు – 45, వికలాంగుల నమోదు – 12, ట్రాన్స్జెండర్ నమోదు – 1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు – 602, జనన తేదీ సవరణ లు డాగ్ లిమిట్ కేసెస్, – 5, ఆధార్ రద్దు కేసులు – 2 సాధారణ ఎంక్వయిరీలు – సుమారు 50 , మొత్తం – 3,772 సమస్యలను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు.ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. ఈ మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్రయుఐడిఐ బృందం మరియు ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది ,ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## మొక్కజొన్న... పోషకాలు మిన్న



**భద్రాచలం ,జూలై 11,ప్రజాజ్యోతి:** చిటపట చినుకులు పడుతుంటే. మొక్క జొన్నకంకులు కాల్చుకుని గానీ, ఉడికించి గానీ తింటే ఆ మజానే వేరు కదా. రుచిగా ఉండటంతో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మొక్కజొన్నలో అనేక రకాల పోషకాలు దాగి ఉన్నాయి. న్యూట్రియంట్ లతో పాటు విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. కొలస్ట్రాల్ స్థాయిని తగ్గించడం, వ్యాధు లపై పోరాడే శక్తిని మొక్కజొన్న పెంపొందిస్తుంది. ఆరోగ్య ప్రయోజనాల రీత్యా తరచూ మొక్క జొన్నతో చేసిన ఆహార పదార్థా లను తినడం మంచిదని నిపు ణులు సూచిస్తున్నారు. ఎముక లను బలంగా మార్చడంతో పాటు కిడ్నిలో రాళ్లు రాకుండా నివారించడంలో దోహదపడుతుంది. మొక్క జొన్నలో విటమిన్ బీ12, ఫోలిక్ యాసిడ్, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. శరీరంలో ఎర్రరక్త కణాల ఉత్పత్తికి ఎంతో సహాయ పడతాయి. రక్తహీన ముప్పు రాకుండా తగు మోతాదులో న్యూట్రియంట్లను సరఫరా చేయడంలో మొక్కజొన్న దోహదం చేస్తుంది. వయసు, ఎత్తుకు తగిన బరువు లేనివారి విషయంలో మొక్కజొన్న దివ్య ఔషధంలా పని చేస్తుంది. మొక్క జొన్నలో విటమిన్లు, లైకోపిన్ (యాంటి ఆక్సిడెంట్లు) పుష్కలంగా ఉంటాయి. దీంతో కొలిజిన్ ఉత్పత్తి పెరుగుతుంది. యూవీ కిరణాల జనిత ఫ్రీ రాడికల్స్ చర్మానికి హాని కలగకుండా నివారిస్తుంది. సౌందర్య కారక ఉత్పత్తుల్లో మొక్కజొన్న గింజల నుంచి తయారు చేసే నూనెను వినియోగిస్తారు. అందుకే మొక్కజొన్నను చిరుతిండ్ల లో , చాట్, సూప్ తదితర వాటిల్లో చేర్చుకొని హాయిగా తినొచ్చు. అదే విధంగా మొక్కజొన్న గింజల్లో సమృద్ధిగా కెరొటినాయిడ్స్ ఉంటాయి. దీంతో నేత్ర సంబంధిత సమస్యలు పరి ష్కారం అవుతాయి. జీర్ణక్రియను మెరుగుపర్చుతూ చిన్న ప్రేగుల పనితీరును క్రమబద్ధీకరిస్తుంది.

### వర్షాకాలం భలే గిరాకీ: లక్ష్మి (వ్యాపారి )

వర్షాకాలంలో మొక్కజొన్నకు భలే గిరాకి ఉంటుంది. ప్రతీ ఒక్కరూ మొక్కజొన్న తినేందుకు ఆసక్తి కనబరు స్తారు. వర్షంలో వేడివేడిగా ఉడకబెట్టిన, కాల్చిన మొక్కజొన్నకు గిరాకీ బాగుంటుంది. మొక్కజొన్న వ్యాపారంతో ప్రతీ రోజు రూ.500 నుంచి రూ. 600 వరకు సంపాదనకు అవకాశం ఉంటుంది.



## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి...

- 37.2 అడుగులకు చేరుకున్న గోదావరి వరదప్రవాహం
- వరద పరిస్థితిని పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజ్

2 లో...






## 30 లీటర్ల గుడుంబా పట్టివేత

- ద్విచక్ర వాహనం సీజ్ చేసి వ్యక్తిపై కేసు నమోదు



మిగతా 2 లో...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై11, ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 30లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబా పట్టుకున్నఘటన చర్ల మండలంలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ గౌతమ్ తెలిపి వివరాలు ప్రకారం...

## వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి



(మొదటి పేజీ తరువాయి...)

మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో రైతు లక్ష్మీనరసు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు. అదేవిధంగా మైలారం గ్రామంలోని జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా, ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం పై, ఔషధ మొక్కలపై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణంలో నిర్మించిన "కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ పిట్" ను పరిశీలించి, శుభ్రత పట్ల అవగాహన కల్పించే విధంగా దీనిని వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మైలవరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీను ,గట్టుమల్ల నర్సరీలను సందర్శించిన ఆమె మొక్కల లభ్యతను పరిశీలించారు. ఆయా నర్సరీల్లో వివిధ రకాల మొక్కల నిల్వలు, పంపిణీ విధానాలు, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు, ఏపీవో, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 30 లీటర్ల గుడుంబా పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్ల మండలంలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ గౌతమ్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహిస్తుండగా హీరో ఫ్యాషన్ ప్లస్ ఏపీ20 హెచ్7905 ద్విచక్ర వాహనం పై అనుమానం వచ్చి ఆపీ తనిఖీ చేయగా మచ్చ సతీష్ వద్ద 30 లీటర్ల నిషేధిత గుడుంబా ఉన్నట్లు గుర్తించారు. గుడుంబాను స్వాధీనం చేసుకో ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో హబీబ్, వెంకట్ నారాయణ, రమేష్, పార్థసారథి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాల సేకరణలో ఆసక్తి చూపిన విద్యార్థికి ప్రోత్సాహం



**కొత్తగూడెం కలెక్టరేట్, జూలై 11, ప్రజాజ్యోతి:** విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ–వాతావరణ సమతుల్యత, చెట్ల పెంపకం పట్ల పూర్తి అవగాహన కలిగించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాఠశాల విద్యార్థులచే విత్తనాల సేకరణ అనే వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టారు. దీనికోసం ప్రత్యేక బహుమతులను కూడా ప్రకటించారు. ఇందులో భాగంగా కొత్తగూడెం మండలంలోని రెండు కాంప్లెక్స్ లలో రామవరం, కూలీలైన పాఠశాలలు విజేతలుగా నిలువగా, మండల స్థాయిలో రామవరం ప్రథమ స్థానంలో నిలిచింది. కాగా కూలీలైన పాఠశాల 10వ తరగతి విద్యార్థి సంతోష్ కుమార్ స్వయంగా ప్రత్యేక ఆసక్తిని కనబరుస్తూ 30 రకాల విత్తనాలను సేకరించాడననే సమాచారంతో మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్, విద్యార్థి గురించి తెలుసుకొని ప్రోత్సాహిస్తూ నూతన వస్త్రాలు, స్టడీ మెటీరియల్, బూట్లను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తండ్రి కూలీ పని చేస్తున్నప్పటికీ విద్యార్థి తరగతిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల హర్షం ప్రకటిస్తూ, పట్టుదలతో కష్టపడి చదువుతూ ఉన్నత భవిష్యత్తును సాధించాలన్నారు.

# బీసీ రిజర్వేషన్ పై వెల్లువిసిరిన సంబురాలు

- 42 శాతం బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం
- రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం భారత దేశ భవిష్యత్తు రాజకీయాలకు దిక్సూచి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్





**మణుగూరు, జూలై 11, (ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించినందుకుగాను మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున క్యాంపు కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, బీసీలు రాజకీయంగా ఎదగడానికి దోహద పడడానికి కృషి చేసి భారత దేశానికి తెలంగాణ రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా నిలబెట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం భారత దేశ భవిష్యత్తు రాజకీయాలకు దిక్సూచి అని అన్నారు. అదే విధంగా ఈ ప్రతిష్టాత్మకమైన బిల్లుకు మద్దతు తెలిపిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లకి, బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తరుణ్ రెడ్డి, ఎస్.ఎస్.గణేష్, సతీష్, చైతన్య, గాండ్ల సురేష్, సోమేష్ గౌడ్, కుర్రం రవి, పెనుగొండ సాంబ పాల్గొన్నారు.

## తెలంగాణలో టీడీపీ జెండా పండుగ..


- పెంట్లం గ్రామంలో ఘనంగా నిర్వహణ..



**అన్నపురెడ్డిపల్లి, జూలై 11, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాలు వేడుకగా కొనసాగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్న పెంట్లం గ్రామంలో మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు అధ్యక్షతన టీడీపీ జెండా ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు అందరికీ ఆరాధ్య నాయకుడు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం నిలబడి, పేదల కోసం, అణగారిన వర్గాల కోసం ఉద్యమించిన మహానేతగా గుర్తు చేశారు. ఆర్థిక అసమానతలు, నిరుద్యోగం, నిరక్షరాస్యతను తొలగించాలనే సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించినట్లు నాయకులు గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలకే రాష్ట్ర రాజకీయాల్లో మార్పులకు నాంది పలికిందని పేర్కొన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, మండలాల ఏర్పాటుతో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ వంటి పదవులకు అవకాశాలొచ్చాయని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామం నుంచి పోటీ చేయాలని అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కట్రం స్వామి దొర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నార్సింగ్ కృష్ణ, నార్సింగ్ సుధాకర్, మడ్డి వెంకటేశ్వర్లు, నాగల రమేష్, నాగల నాగేష్, వల్లపు ఆదిబాబు, భక్తుల శ్రీను, గౌర వెంకటేశ్వర్లు (ఎక్స్ ఎంపీటీసీ), తినబోయిన వెంకన్న, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు తెల్ళ చెన్నయ్య, వారది సత్య నారాయణ, నర్లపాటి శ్రీను, వలి పాషా పాల్గొన్నారు.

## భద్రాద్రి వద్ద పెరుగుతున్న గోదావరి...





**భద్రాచలం, జూలై 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం వద్ద గోదావరి వరద ప్రవాహం క్రమక్రమంగా పెరుగుతోంది. శుక్రవారం తెల్లవారుజామున 33.30 అడుగులు ఉన్న గోదావరి వరద ప్రవాహం సాయంత్రం 6 గంటలకు 37.2 అడుగులకు చేరుకుంది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరదనీరు గోదావరిలోకి వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద వరద ప్రవాహ స్థాయి అంతకంతకూ పెరుగుతోంది. గోదావరి ప్రవాహం శుక్రవారం రాత్రికి మరింత పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దుమ్ముగూడెం హెడ్గాకుల వద్ద 18 అడుగులకు గోదావరి చేరుకోగా పర్ణశాల ప్రాంతంలోని నారచీరెల ప్రాంతం పూర్తిగా నీట మునిగింది. అక్కడ అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

### వరద పరిస్థితిని పరిశీలించిన జిల్లా ఎస్పీ...

భద్రాచలం వద్ద గోదావరి వరద పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిధిలోని విస్తాకాంప్లెక్స్ వద్ద, కరకట్ట వద్ద వరదను పరిశీలించి మోటార్లు, పంపింగ్ విధానం చూసి కరకట్ట వద్ద వరద లీకవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలపాలని సూచించారు. ప్రజలు కరకట్ట వైపునకు రావద్దని, వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండటంతో స్థానిక పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్సైలు తిరుపతి, స్వప్న, శ్రావణ్ కుమార్ లు ఉన్నారు.

# కాయకల్ప అవార్డుకు ఎంపికైన ఇల్లందు వైద్యశాల






**ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి :** 2024-25 సంవత్సరానికి గానూ కాయకల్ప్ అవార్డుల ప్రకటనలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కాయకల్ప కమెండేషన్ అవార్డు లభించిందని సూపరిండెంట్ హర్షవర్ధన్ తెలిపారు. అసెస్మెంట్ కి వెళ్లిన కూడా మొదటిసారికే క్వాలిఫై అవడం చాలా అరుదైన విషయమన్నారు. సహజంగా ఉన్నత ప్రమాణాలు, సేవలు, తగినంత సిబ్బంది, నూతన ఆసుపత్రి భవనం ఉన్నవారికే ఈ అవార్డు వచ్చే అవకాశం ఉంటుందని, పూర్తి స్థాయిలో ఆసుపత్రి భవనం, సిబ్బంది లేనప్పటికీ ఉన్న సిబ్బంది బాగా కష్టపడి కాయకల్ప పరీక్ష ఎదుర్కొని విజయవంతం చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సహకారం, డీసీహెచ్ఎస్ ప్రత్యేక శ్రద్ధ, వైద్యశాల ఆర్ యంఓ రామ్ నివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి అవార్డు రావడం హర్షనీయమనీ తెలిపారు. మే 24న ఇల్లందు ఏరియా వైద్యశాలను కాయకల్ప బృందం సందర్శించడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటివరకు కాయకల్ప అవార్డులకు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాల వెళ్లలేదని, మొదటి సారే ఈ అవార్డు రావడం సంతోషకరమన్నారు. అదేవిదంగా ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కమెండేషన్ పద్ధతిలో రూ. లక్ష ప్రైజ్ మనీ దక్కిందన్నారు. జిల్లాలో చర్ల వైద్యశాలకు సైతం ఈ అవార్డు రావడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు మొట్టమొదటిసారిగా ఇది దక్కినందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు ఇల్లందు వైద్యశాల సిబ్బందికి అభినందించారు.

## విద్యుత్ శాఖ అధికారుల'పొలంబాట'



**బూర్గంపహాడ్,జూలై11(ప్రజా జ్యోతి ):** వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని విద్యుత్ శాఖ ఏడిఈ టి.వేణు సూచించారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పొలంబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మొరంపల్లి బంజర్ గ్రామాల వ్యవసాయ క్షేత్రాల్లో అధికారులు శుక్రవారం పర్యటించారు.ఈ సందర్భంగా కెపాసిటర్లు అమర్చుకోవడం వల్ల జరిగే లాభాలను,ఆటో స్టార్టర్ ల వాడకం వలన కలిగే నష్టాలను గురించి రైతులకు తెలియపరచారు. వర్షా కాలంలో ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.విద్యుత్ సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయొద్దన్నారు. కార్యక్రమంలో ఏఈ సారిక పటేల్,లైన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, లైన్ మెన్ జగన్ మోహన్ రెడ్డి,విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సీమంతాలు



**టేకులపల్లి,జూలై11,ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని బద్ధతండ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు సామూహిక సీమంతాల మహోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ అనురాధ మాట్లాడుతూ రక్తహీనత పెరుగుదల పర్యవేక్షణ అనుబంధ పోషకాహారం మొదలైనవి తీసుకోవాలన్నారు ప్రతిరోజు మనం తినే ఆహారంలో తప్పనిసరిగా పౌష్టికాహార పదార్థాలు ఉండేలా చూడాలన్నారు పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు గర్భిణీలు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టికా ఆహార పదార్థాలను ఉపయోగించుకోవాలన్నారు. 21రోజు పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బద్దు తండా స్కూల్ టీచర్ హెచ్ఎం వై. రమణ, కళ్యాణి, అంగన్వాడి టీచర్ సునీత, సుజాత, తల్లులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాలు





**ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో భాగంగా బుధవారం ఇల్లందు మండలంలోని తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలలో రుద్రమదేవి, సాయిబాబా, రథసారధి, ఝాన్సీ గ్రామ సంఘాల పరిధిలో మహిళశక్తి సంబురాలను గ్రామ సమైక్యలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపియం దుర్గారావులు మాట్లాడుతూ 2024 సంవత్సరంలో సాధించిన ప్రగతి, 2025 సంవత్సరంలో సాధించవలసిన లక్ష్యాలు నిర్దేశించటం జరిగిందని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సంఘాలలో లేని వారిని గుర్తించి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, కిశోర బాలికలను కొత్తగా సంఘాలు ఏర్పాటు చేయాలని, సభ్యులందరికీ ప్రమాద బీమా లోన్ బీమా, పియంజెజెబివై, పియంఎస్బివై పథకాలలో నమోదు చేయించాలని పేర్కొన్నారు. సంఘాలలో నాయకత్వ మార్పిడి శిక్షణలు, అర్హత గల సంఘాలకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి రుణాలు ఇప్పించడం, అట్టి రుణాలకు వడ్డీ లేని రుణాలు వచ్చే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సూక్ష్మ వ్యాపార సంస్థలు, పాడి పశువుల యూనిట్లు, పౌల్ట్రీ కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్స్, పాల ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు, సంచార వాహనాల చాపల విక్రయ కేంద్రాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, బడి పిల్లల యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా సంఘాలకు ఉచిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, పెట్రోల్ బంకులు స్వయం సహాయక సంఘ సభ్యులకు జీవనోపాధులు పెంపొందించడం, మునగ సాగు లబ్ధిదారుల గుర్తింపు, లీఫ్ ప్లేట్స్ తయారీ, క్యాంటీన్, జోనోపాదులకు సంఘ సభ్యులను లబ్ధిదారులుగా గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహిళలను సామాజికంగా ఆర్థికంగా స్వసక్తిగా ఎదిగే విధంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిసి స్వర్ణలత, గ్రామ సంఘం అధ్యక్షురాలు రమణ, విఓఏలు నవ్య, ప్రమీల, వెంకటలక్ష్మి, సుల్తానా, స్వయం సహాయక శాఖ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వంశీ చంద్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



**ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి :** సిడబ్ల్యాసి ప్రత్యేక ఆహ్వానితుడు, స్థానిక, సంస్థగత ఎన్నికల ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డిని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇల్లందు నియోజకవర్గ సమీకరణాలు, సంస్థగత పరిస్థితుల గురించి ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, ఇల్లం దు, గార్ల, కామేపల్లి మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, ధనియాకుల రా మా రావు, గింజల నర్సిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఈసం లక్ష్మణ్, నాయకులు బండి ఆనంద్, దండుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయండి



**ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి :** ఈనెల 14న జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఇల్లందు మండల 19వ మహాసభను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య కోరారు. శుక్రవారం మండలంలోని కొత్త పూసపల్లిలో పార్టీ కార్యకర్తలను కలిసి ఇల్లందు మండల మహాసభలకు సిపిఐ శ్రేణులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి బొప్పి శెట్టి సత్యనారాయణ, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర నాయకుడు గూగులోత్ కృష్ణ, మండల సహాయ కార్యదర్శులు మంచాల వెంకటేశ్వర్లు, వడ్ల శ్రీనివాస్, ఆలయం రాఘవేంద్రరావు, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షుడు మోజేష్, సిపిఐ నాయకులు గుడిపల్లి భాస్కర్, సదానందం, మామిడి రవి, తాండ్ర లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె రోజును నో వర్క్ నో పేగా పరిగణించాలి



**ఇల్లందు, జులై 11, ప్రజాజ్యోతి :** జులై 9న జరిగిన సమ్మెలో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సమ్మె రోజును నో వర్క్ నో పే గా పరిగణించాలని ఏఐటియుసీ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ కోరారు. శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ లో జరిగినఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న జరిగిన దేశవ్యాపిత సమ్మెలో భాగంగా ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు, కన్విన్స్ డ్రైవర్స్, ఇతర విభాగాల్లో పని చేసే కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ప్రకారం 7.3, సెక్షన్ క్రింద సార్వత్రిక సమ్మె నోటీసు ముందుగా ఇవ్వడం జరిగిందని, సమ్మెకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేక చర్చలు జరగని కారణంగా సమ్మె అనివార్యమైందని పేర్కొన్నారు. సింగరేణిలో అనేక దఫాలుగా ఆర్థికపరమైన ఉద్యోగ భద్రత కోసం పలు రకాల హక్కుల కోసం సమ్మెలు జరిగిన కాలంలో యజమాన్యం యూనియన్ల అభ్యర్థన మేరకు సమ్మె కాలాన్ని నో వర్క్ నో పే క్రింద ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఈనెల 9న జరిగిన దేశవాపిత సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మికులందరికీ నో వర్క్ నో పే పరిగణించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, నాయకులు బంధం నాగయ్య, జంగంపల్లి మోజేష్ బజారు ఆంజనేయులు గౌడ్, వడ్లకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖలో ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా ఎన్నికైన ఎంఈఓ జగన్ కు సన్మానం



**టేకులపల్లి, జూలై 11,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖ లో ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా ఎన్నికైన అజ్మీరా జగన్ నాయక్ ను బోడు కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోడు కాంప్లెక్స్ హెచ్ఎం, ప్రస్తుత టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి విధులో కొనసాగుతున్న అజ్మీర జగన్ కు విద్యా శాఖ లో ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా ఎన్నికైన అందుకు మేమందరం హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. కష్టేఫలి అన్న మాటకు గుర్తింపు ఉంటుందని వారు తెలిపారు. గతంలో గుండాల మండలం ఏంఇఓగా,బోడు కాంప్లెక్స్ హెచ్ ఎం గా నోడల్ ఆఫీసర్ గా పనిచేశారు అని వారు తెలిపారు. అందుకు జిల్లా కలెక్టర్ ,డిఈఓ ఫైనాన్స్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించడం జరిగింది అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘంరాష్ట్ర అధ్యక్షులు గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాఅధ్యక్షులు వి .హాథిరామ్ నాయక్, బోడు కాంప్లెక్స్ సెక్రటరీ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాలాజీ, భాస్కర్రావు, రామస్వామి,రాంబాబు , తిరుపతి,స్వర్ణలత, భానుప్రియ,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ ఎన్నికలను తలపించేలా పాఠశాలలో స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్ పి ఎల్) ఎన్నిక





**కొత్తగూడెం కలెక్టరేట్ జూలై 11 ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలంలోని జగన్నాధపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రజాస్వామ్య పద్ధతిలో జనరల్ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో అదే తరహాలో స్కూల్ పీపుల్ లీడర్ ( ఎస్.పి. ఎల్) ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ఏ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయి అనే విషయాన్ని విద్యార్థులకు తెలియ చెప్పాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంతా కలిసి ఈ ఎన్నికను చేపట్టారు. 10వ తేదీన ఎస్ పి ఎల్ గా పోటీ చేసే అభ్యర్థులు ఎంతమంది గుర్తించి వాళ్ళను ప్రచారం చేసుకోమని చెప్పి విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసి జనరల్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలో ఏ విధంగా ఏర్పాట్లు ఉంటాయో అదేవిధంగా ప్రత్యేకంగా బ్యాలెట్ పేపర్లను ముద్రించి పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థులు తో కూడిన బ్యాలెట్ పేపర్ ను తయారు చేశారు . ఎంతమంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారో వారందరూ కూడా తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకొని వచ్చి మరి విద్యార్థులు అంతా పాఠశాలల్లో ఉన్న 187 మంది విద్యార్థులంతా ఈ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల ప్రక్రియ ఉదయం 10:45 మొదలై సాయంత్రం మూడున్నర గంటలకు ముగిసింది అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించారు.ఓట్లు వేసిన తర్వాత కౌంటింగ్ ను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థుల్లో పదో తరగతి తెలుగు మీడియం కు చెందిన లకావత్ చరణ్ అభ్యర్థికి 67 ఓట్లు పడగా, పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చెందిన దార్ల భాగ్యశ్రీ కి 33 ఓట్లు నమోదు అయ్యాయి. ఎస్ పీ ఎల్ గా లకావత్తు చరణ్ ను ఎన్నికల అధికారులు ప్రకటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్య, భవాని శ్రీనివాస్ పాపారావు, కావూరి శ్రీనివాసరావు, వెంకట్రెడ్డి, యువతి మని,దుర్గా శైలజ, తదితరులు పాల్గొన్నారు

# బీసీల పోరాట ఫలితమే 42 శాతం రిజర్వేషన్స్

- బీసీల ఆపద్బాంధవుడు రేవంత్ రెడ్డి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు హర్షం



**బూర్గంపహాడ్, జూలై 11 ప్రజా జ్యోతి** :రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకుగాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా బీసీ సంఘ సమావేశంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం పైబడి ఉన్నటువంటి బీసీలకు గత 60 సంవత్సరాలుగా బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరుగుతుందని తెలిపారు. జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితమే నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు కారణమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగనన ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికలలో బీసీలకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ,ఎంపీపీలుగా బీసీ సోదరులు ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెండే చంద్రశేఖర్ యాదవ్,జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకా చారి, పినపాక నియోజకవర్గం అధ్యక్షులు నిదానపల్లి బాల కృష్ణ,మండల అధ్యక్షులు దాసరి సాంబ,ఉపాధ్యక్షులు చిప్పా రాజు, మండల కార్యదర్శి మేకల నరసింహారావు, ఆకుల రఘు,విద్యార్థి సంఘం అధ్యక్షులు జమ్మి సాయి రామ్, జిల్లా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మకం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- పాల్వంచ లో కొత్వాల ఆధ్వర్యంలో సంబరాలు





**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 11, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతంరిజర్వేషన్ లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో బిసి రిజర్వేషన్ ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించడాన్ని హర్షిస్తూ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు, శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లో గల రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అభినందన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రభుత్వం ఆర్డినెన్స్ తేనున్నదన్నారు. బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని కొత్వాల అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహించి భారీ మెజారిటీతో గెలిపించాలని కొత్వాలకోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణ రావు, చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలు నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జమ్ముల రాజశేఖర్, వాసు మల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, మురారి, పద్మ, కామాచారి, బానోతు బాలాజీ నాయక్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, పి వెంకటేశ్వర్లు,భూక్యా ప్రసాద్, బానోతు కుమార్, మాలోత్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూలై 11,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మూర్తులకు బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## మొక్కలు నాటి సంరక్షించాలి



**టేకులపల్లి,జూలై 11,ప్రజాజ్యోతి:** ప్రతీఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ మంగిలాల్ తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఇల్లందు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్ ,ఎంపీడీవో మల్లీశ్వరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వారు అన్నారు.ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలను నర్సరీల్లో పెంచాలని ప్రభుత్వాన్ని, ఎంపీడీవోను వారు కోరారు. మొక్కల పెంపకమే కాదు వాటిని నీరు పోసి సంరక్షించాలని కోరారు. మొక్కలు పెంచడంతో వర్షాలు, పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. భవిష్యత్ తరాలకు పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణం అందించినవాళ్లమవుతామన్నారు. మానవ జాతికి మొక్కలే ఆధారమన్నారు.ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గణేష్ గాంధీ,ఏపీవో శ్రీనివాస్, కార్యదర్శి ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదిపై హైకోర్టులో కేసు కొట్టివేత

**భద్రాచలం, జూలై 11,ప్రజాజ్యోతి :** న్యాయవాది బీవీ.కార్తీక్ పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేస్తూ గురువారం హైకోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఇదిలా ఉండగా 2025 ఫిబ్రవరిలో ఓ మహిళ ఫిర్యాదు మేరకు కేసునమోదు కాగా ఆ కేసుకు సంబంధించి తప్పుడు కేసు అని భావించిన హైకోర్టు 10వ తేదీన కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.